# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## నిబంధన ఉల్లంఘించుట (The Broken covenant)

జాయిసీ మోరిస్ By Joyce Morris 29/07/2001

మీలో కొంతమంది నీళ్ల బాప్తిస్మమును గురించిన అనుభవాన్ని కలిగియుంటారు, అయితే దానిని గురించి పూర్తి అవగాహనను మీరు కలిగియుండాలని తండ్రి ఆశిస్తున్నాడు. నీవు ఇతరులతో ఈ విషయాన్ని చెప్పవలసిన అవసరత ఆసన్నమౌతుంది, కాబట్టి దానిని గురించి పూర్తి అవగాహన నీకు అవసరం. మెల్కీసెదెకు యాజకత్వమును గురించి కూడా నేను మీకు వివరించ బోతున్నాను. ఆ పరిచర్య అర్థం యేమిటో, అది యేమి చేస్తుందో, ఎంతకాలము ఉండబోతుందో నేను మీకు వివరించ బోతున్నాను.

ఈరోజు నేను చెప్పబోయే విషయాలను మీలో కొంతమంది ఇంతకుముందే వినియుండ వచ్చు. క్రీస్తు సంఘము దేవుని నిబంధనను అతిక్రమించడం గురించి మనం మాట్లాడు కోబోతున్నాము. క్రీస్తు సంఘంలో కొంతమందికి సరియైన అవగాహన లేదు, అయితే ఆయన సత్యమును గురించి సరియైన అవగాహన ఎవరు కలిగి యున్నారో అలాంటి వారిని దేవుడు లేవనెత్తి అనేక మందికి వారు ఉపయోగ పడునట్లుగా ఆయన చేస్తున్నాడు. దేవుడు నిర్మాణికుడు, ఆయన ప్రజలను ఆయన నిర్మిస్తున్నాడు.

నీవు దేవుని ఇల్లు అయి ఉన్నావు. యష్షయి వేరునుండి నీతి అంకురము మొలచును అని యెషయా 11 వ అధ్యాయము చెప్తుంది. ఈ బోధ మీరు ఇంతకు ముందు ఎరుగని నూతన అవగాహనను మీకు కలిగించ వచ్చు. దేవుని ప్రణాళికను గురించి పరిపూర్ణమైన అవగాహనను మీరు పొందుకుంటారు. దేవుడు మచ్చ, ముడత లేని సంఘాన్ని కలిగియుండ బోతున్నాడు. దేవుని పనిముట్లుగా ఎవరు ఉండడానికి ఇష్టపడతారో వారే క్రీస్తు సంఘ నిర్మాణికులుగా ఉంటారు. క్రీస్తుతో అంటుకట్టబడిన కొమ్మవుగా నీవు ఉన్నట్లయితే, నీ జీవితంలో దేవుని ఏడు ఆత్మలు కలిగిన కొమ్మవుగా నీవుంటావు.

క్రీస్తు సంఘము సత్యమైయున్న దేవుని వాక్యాన్ని విన్నప్పుడు సమయం వస్తుంది. సంవత్సరాలుగా వారు నేర్చుకున్న సిద్ధాంతాలు కాల్చి వేయబడతాయి. 2 పేతురు 3: 10 మరియు 12, దేవునికి సంబంధించని బోధలు, సిద్ధాంతాలు మరియు ప్రకృతి శక్తులు అన్నియు కాల్చి వేయబడతాయి. దేవుడు చెప్పినట్లుగా గనుక నీ ఇల్లు కట్టబడక పోయినట్లయితే ఇది నీకు కూడా సంభవిస్తుంది.

ఒక కట్టడాన్ని కట్టేవాడు లేదా శిల్పకారుడు గురించి నీకు తెలుసా, ఒక కట్టడం యొక్క పునాది విషయంలో చాలా జాగ్రత్త వారు తీసుకుంటారు. పునాది సరియైన విధంగా లేకపోయినట్లయితే ఆ ఇల్లు నిలువదు. మనము దేవుని ఇల్లు అయి ఉన్నాము కాబట్టి మన పునాది క్రీస్తుమీద కట్టబడి యుండాలి.

మీలో ప్రతి ఒక్కరిలోను దేవుడు నివసిస్తున్నాడు. మీరు ఆయన ఇల్లు అయి ఉన్నారు, కాబట్టి మీరు ఆయనచేత కట్టబడాలి. బైబిలు చెప్తుంది, యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే.

మానవ సిద్ధాంతాలు, ఆచారాలు, సంఘ కట్టుబాట్లు మొదలగు వాటిననుసరించి మనం వెళుతున్నాము. దాని ఫలితంగా మన

మన పునాది సరిగా లేనందు వల్ల మన ఇల్లు సరిగా కట్టబడుటలేదు. కాబట్టి నీ ఇల్లు తిరిగి కట్టబడవలసి ఉంది. నీ ఇల్లు తిరిగి కట్టబడటానికి నీవు దేవుని అనుమతించినట్లయితే, బలముగా కట్టబడి, తుఫానులు వచ్చినను నీ ఇల్లు కదలక స్థిరముగా నిలుస్తుంది.

చాలాకాలం క్రితం నాకు ఒక కల వచ్చింది. దానిని నేను అప్పుడు అర్థం చేసుకోలేక పోయాను. ఆ కలలో ఇల్లు సముద్రపు ఒడ్డున కట్టబడి ఉంది. **సముద్రము లోక సంబంధమైన మానవ ఆలోచనలకు సాదృశ్యంగా ఉంది.** ఈ ఇల్లు ఒక రాయిమీద కట్టబడి ఉంది. ఆ రాయి యేసుక్రీస్తు. సముద్రము నుండి అలలు, తుఫానులు వచ్చి ఆ యింటిని కొడుతున్నాయి కాని ఆ ఇల్లు పడిపోకుండ స్థిరంగా నిలిచి ఉంది. లూకా సువార్త 6:47 లో ఈ విధంగా ఉంది, **"నామాటలు విని వాటి చొప్పున చేయు ప్రతి వాడును ఎవని పోలియుండునో మీకు తెలియ జేతును,** 48 వ వచనము - **వాడు ఇల్లు కట్టవలెనని యుండి లోతుగా త్రవ్వి, బండమీద పునాది వేసినవాని పోలియుండును. వరదవచ్చి ప్రవాహ ము ఆ యింటిమీద వడిగా కొట్టినను, అది బాగుగా కట్టబడినందున దాని కదలింపలేకపోయెను''.** ఈ ప్రసంగాన్ని చదువుచున్న మీలో ప్రతి ఒక్కరు మీ ఇల్లు సరిగా కట్టబడుటకు దేవునికి అనుమతినిచ్చినట్లయితే, తరువాత మీరే ఇల్లును కట్టగలిగే సామర్థ్యాన్ని పొందుకుంటారు. దేవుడు పునరుద్దరించే దేవుడుగా ఉన్నాడు. మీ కట్టడాలు తిరస్కరించబడినవిగా, నాశనము చేయబడినవిగా ఉన్నాయి. మీ జీవితాలు చాలా సమస్యలు, ఒడుదుడుకులతో కొనసాగుతూ ఉన్నాయి. గడచిన సంవత్సరాలలో పసరపురుగులు తినివేసిన దానిని దేవుడు తిరిగి యధాస్థితికి తీసుకుని రావలసి ఉంది. దేవుడు నిర్మాణికుడుగా ఉన్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఆయన యేమి చేస్తున్నాడో ఆయనకు తెలుసు. అయితే నీవు అనుసరించ వలసిన మాదిరి యేమిటి అంటే యేసుక్రీస్తును వెంబడించడమే. ఈ దినాలలో క్రీస్తు సంఘముతో వచ్చిన సమస్య ఇదే. యేసుక్రీస్తు నన్ను వెంబడించండి అని చెప్పియున్నాడు. అయితే ఈ దినాలలో మనుష్యులు వారి జీవితాలలో వచ్చే సమస్యలకు పరిష్కార మార్గాలను వారే కనుక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. యేసు నేనే మార్గము, సత్యము జీవమునై యున్నాను అని చెప్పియున్నాడు. నీవు వెంబడించడానికి వేరే వ్యక్తి ఎవరూ లేరు. నీవు యేసుక్రీస్తును వెంబడించినట్లయితే, నీవు ఎప్పుడూ కూడా సరియైన స్థానంలోనే ఉంటావు, దేవుని ఉద్దేశ్యం ప్రకారం స్థాపించబడతావు, దేవుని చేత సరియైన విధంగా కట్టబడతావు. మనం అనుసరించ వలసిన మాదిరి యేసుక్రీస్తే అని చాలా కాలం క్రితం దేవుడు నాకు చూపించియున్నాడు. నేను లేఖన భాగాలను తీసి యేసుక్రీస్తు నడచిన విధానాన్ని నేను పరిశీలించడం మొదలు పెట్టాను. ఆయన తీసుకున్న అడుగులను నేను గమనించాను. ఆయన వేసిన ప్రతి అడుగు నీకు నాకు మాదిరిని చూపించింది. యేసుక్రీస్తు చూపిన మాదిరినే మనము కలిగియుండాలని దేవుడు ఆశిస్తున్నాడు అని నేను గ్రహించాను. యేసుక్రీస్తు నడచిన విధానములోనే మనము నడవాలని ఆయన చేసినట్లుగానే మనము చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఆయన మనలో ఉన్నాడు, మన ద్వారా గొప్ప కార్యాలు ఆయన చేయగలడు. ఆ విధంగా చెయ్యాలి అంటే మన పునాది సరియైనదిగా ఉండాలి మరియు మన పునాది ఎలా ఉందో మనము తప్పకుండా తెలుసుకోవాలి. దేవుడే కట్టేవాడుగా ఉన్నాడు. **నీవు తిరిగి జన్మించాలి అని యోహాను సువార్త 3 వ అధ్యాయము చెప్తుంది.** నీవు తిరిగి జన్మించడం అంటే

క్రీస్తుతో మొదలు పెట్టడం అన్నమాట. నేను మీకు ముందు చెప్పినట్లుగా ఈ విషయాలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి ఎందుకంటే మీరు ఇతరులకు వీటిని బోధించ గలగాలి, మీ కొరకు కూడా. **యోహాను సువార్త 3 వ అధ్యాయములో ఆయన చెప్పున్నాడు, శరీర మూలముగా జన్మించినది శరీరమును, ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది**. ఆదాము మూలముగా పుట్టిన మనమందరము దేవుని నుండి దూరమై శరీర సంబంధులముగా ఉన్నాము కాబట్టి మనము తిరిగి ఆత్మ మూలముగా జన్మించ వలసి ఉంది. **యోహాను సువార్త 3:3 అందుకు యేసు అతనితో- ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. ( కాబట్టి యేసు క్రీస్తులో నీ మొదటి అనుభవము రక్త పరిహారమై యుండాలి).** యేసుక్రీస్తు నీ కొరకు చనిపోయాడని, ఆయన నీ పాపములన్నిటిని క్షమించాడని నీవు తెలుసు కున్నప్పుడు నీవు దేవుని రాజ్యాన్ని చూడ గలుగుతావు. కాని ఇంకా ఆయన రాజ్యములోనికి ప్రవేశించలేదు. ఆయన రాజ్యములోనికి ప్రవేశించే క్రమంలో ఇంకా రెండు అడుగులు ముందుకు వేయాలి. రక్త మాంసములు దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకొననేరవు, కాబట్టి ఒకడు దేవుని రాజ్యములో ప్రవేశించాలి అంటే అతడు మొదట ఆయన విశ్రాంతిలో ప్రవేశించాలి.

ఈ గదిలో ఉన్న మీరందరు క్రీస్తులో రక్తపరిహారము అనుభవించే యుంటారు. మీ క్రియలను బట్టి కాక కృపచేతనే మీరు రక్షించబడి యున్నారని, మీ పాపములు ఆయన క్షమించి యున్నాడని మీకు తెలుసు. విశ్వాసము ద్వారా యేసుక్రీస్తును మీ స్వంత రక్షకునిగా అంగీకరించారు. మీరు తప్పకుండా ఇంకా రెండు విషయాలు చేయవలసి ఉంది. వాక్యములోనికి వెళ్లినట్లయితే దీనిని చూస్తాం. నికోదేము దీని అర్థం యేమిటి ప్రభువా? నేను మరల నా తల్లి గర్భములోనికి వెళ్లి తిరిగి జన్మించాలనా నీ అర్థం? నికోదేము ఆత్మ సంబంధముగా ఆలోచించకుండా శారీరక సంబంధంగా ఆలోచిస్తున్నాడని యేసు అర్థం చేసుకున్నాడు. యేసు ఈ విధంగా చెప్పెను, ఒకడు నీటి మూలముగా జన్మించితేనే తప్ప. కొంతమంది నీళ్ల బాప్తిస్మముతో సరిపెట్టుకుంటున్నారు. దేవునిలో ఒక వ్యక్తి యొక్క పునాది సరియైనదిగా ఉండడానికి రక్షణ, బాప్తిస్మము, పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనే ఈ మూడు విషయాలు చాలా ప్రాముఖ్యమైనవి. వాటిలో నీటి బాప్తిస్మము అనేది ఒకటి మాత్రమే. ఇది ఒక్కటే చేస్తే సరిపోదు. ఈ ప్రసంగాన్ని ముగించే లోపు దేవుని ప్రణాళిక ప్రకారము మీరు సరియైన బాప్తిస్మము తీసుకున్నారా లేదా అనే విషయాన్ని మీరు తెలుసు కుంటారు. దేవుడు నిర్మాణికుడై యున్నాడు, కాబట్టి నీ యిల్లు సరియైనదిగా కట్టబడాలని ఆయన ఆశిస్తున్నాడు. **దేవుని రాజ్యాన్ని చూడాలంటే రక్తపరిహార అనుభవం అనగా రక్షణ అనుభవాన్ని నీవు కలిగి యుండాలి,** అదే క్రమంలో నీటి మూలముగా కూడా నీవు జన్మించాలి. ఒకడు ఆత్మ మూలముగాను, నీటి మూలము గాను జన్మించాలని దేవుని వాక్యం చెప్తుంది.

పేతురు మరియు మిగిలిన శిష్యులు దీనిని అర్థం చేసుకున్నారు. దేవుడు ఒక క్రమమును కలిగియున్నాడు మరియు ఆయన తన శిష్యులకు మీరు సర్వలోకమునకు వెళ్లి సువార్తను ప్రకటించి నమ్మిన వారికి తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మము ఇవ్వండి అని ఆజ్ఞాపించాడు. నీళ్లలో బాప్తిస్మము పొందుట అనగా పాత స్వభావము పాతిపెట్టబడి క్రీస్తు స్వారూప్యములోనికి

తీసుకొని రాబడుట. సర్వలోకమునకు వెళ్లి సువార్తను ప్రకటించి నమ్మిన వారికి బాప్తిస్మము ఇవ్వండి అని యేసు ఆజ్ఞాపించాడు. అపొస్తలుల కార్యములు పుస్తకములో పేతురు మొట్టమొదటి సారిగా చెప్పిన విషయం - మీరు మారుమనస్సునొంది పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి అని చెప్పడం జరిగింది. మారుమనస్సు అనగా నీ మనసు, నీ ఆలోచనా విధానము మారుట. మనసు మారిన తరువాత యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుతారు.

యేసుక్రీస్తు అనే రాయి మీద ఒకని ఇల్లు కట్టబడాలంటే దానికి మూడు విధానాలు ఉన్నాయి. 1. యేసుక్రీస్తు రక్తము 2. నీళ్ళ బాప్తిస్మము 3. పరిశుద్ధాత్మతో నింపబడుట. నేను ఇంతకముందు మీకు చెప్పినట్లుగా, దేవుని రాజ్యములోనికి ప్రవేశించాలంటే ఈ మూడు విషయాలు తప్పనిసరిగా జరిగి ఉండాలి.

కొంతమంది దేవుని పిల్లలు ఎందుకు వారు ఈ లోకాన్ని జయించలేని వారుగా ఉంటున్నారో, ఎందుకు ఎల్లప్పుడూ ఎదురు తిరిగే వారుగా, మొండివారుగా ఉంటున్నారో వారు అర్ధం చేసుకోలేక పోతున్నారు. 1 యోహాను పత్రిక 5 వ అధ్యాయము ఈ విధముగా చెప్తుంది, **సాక్ష్యము ఇచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్ళును, రక్తమును.** ఎందుకు ఈ ముగ్గురు సాక్షులు ఈ భూమి మీద అవసరమో నేను మీకు చూపిస్తాను. మనము దేవుని వాక్యములోనికి వెళ్ళినట్లయితే ఈ మూడు అనుభవాలు ఎంత ప్రాముఖ్యమైనవో చూస్తాము. దేవుని వాక్యము చెప్తుంది, ఆత్మ, రక్తము, నీళ్ళ ద్వారా వచ్చిన వారు లోకమును జయించినవారు అని. సరియైన బాప్తిస్మము వివాహ సంబంధాన్ని కలిగియుంటుంది. మీరు ప్రభువును వివాహము చేసుకుంటున్నారు. దేవుని గొఱ్ఱెపిల్లయైన యేసుక్రీస్తును వివాహము చేసుకుంటున్నారు. దేవుని నిబంధనను మానవుడు తప్పిపోయాడు. అబ్రాహాముతో దేవుడు చాలా ప్రాముఖ్యమైన నిబంధన చేశాడు. ఆదికాండము 17: 7 చూడండి, **నేను నీకును నీ తరువాత నీ సంతానమునకును దేవుడనై యుండునట్లు, నాకును నీకును నీ తరువాత వారి తరములలో నీ సంతతికిని మధ్య నా నిబంధనను నిత్యనిబంధనగా స్థిరపరచెదను.** గమనించండి - నిత్యనిబంధన. ఇది ఎల్లప్పుడు నిలిచేది. 8 వ వచనము, **నీకును నీతరువాత నీ సంతతికిని నీవు పరదేశివైయున్న దేశమును, అనగా కనానను దేశమంతటిని నిత్య స్వాస్థ్యముగా ఇచ్చి వారికి దేవుడనై యుందునని అతనితో చెప్పెను. 9వ వచనము, మరియు దేవుడు - నీవును, నీవుమాత్రమే గాక నీ తరువాత వారి తరములలో నీ సంతతియు నా నిబంధనను గైకొనవలెను. నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా - మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను.** ఈ నిబంధన తరతరాల వారు గైకొనడం జరిగింది. కాని మోషే దీనిని గైకొనలేదు. ఈ నిబంధన గైకొనే వరకు దేవుడు మోషేను వదలలేదు, చివరకు దేవుని మాటకు లోబడ్డాడు. ఆది కాండము 17: 10, **నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా - మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను.** ఇది ధర్మశాస్త్రమని నేను గ్రహించాను. **మారుమనస్సు పొందు- ఇది నీవు అనుసరించ వలసిన నా నిబంధన.** ప్రతి ఒక్కరూ క్రీస్తు యొక్క పరిపక్వతలోనికి రావలసి ఉంది. మనము ఆయన

కుమారులముగా ఆయన పరిపక్వతలోనికి వచ్చి అభివృద్ధి నొందుటకు దేవుడు మనకు పరిశుద్ధాత్మను యిచ్చియున్నాడు. గుర్తుంచుకోండి, పరిపూర్ణత్వము అనగా పరిపక్వము చెందుట. మనము చిన్నపిల్లలముగా, పరిపక్వము లేనివారముగా, ఉద్వేగముతో కూడిన క్రైస్తవులముగా ఉండరాదు, దేవునిలో దినదినము అభివృద్ధి చెందేవారముగా ఉండాలి. **12 వ వచనములో ఎనిమిది దినముల వయస్సు గలవాడు, అనగా నీ యింట పుట్టినవాడైనను, నీ సంతానము కాని అన్యుని యొద్ద వెండితో కొనబడిన వాడైనను, మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను. 11 వ వచనము, మీరు మీ గోప్యాంగ చర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును**. ప్రతి మగవాడు తన గోప్యాంగ చర్మాన్ని కత్తిరించడం అనగా ఆదాము మనిషికి ప్రతికగా ఉన్నదానిని కత్తిరించి వేయడం. ఈ చర్మము దేవుని స్వభావానికి పూర్తిగా వ్యతిరేకమైనది. **ఎనిమిది అనగా నూతన ప్రారంభము**. పాత నిబంధనలో ఈ సున్నతిని గురించి చాలా సార్లు చెప్పబడింది, చాలా ప్రాముఖ్యమైనదిగా కూడా చెప్పబడింది. యెహోషువ కూడా ప్రజలను యోర్దాను దగ్గరకు తీసుకు వచ్చినప్పుడు, వారందరికి సున్నతి చేయించినట్లుగా చూస్తాము. ఇది చాలా నొప్పిని కలిగించే అనుభవము. **ఆదికాండము 17: 14 సున్నతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టివాడుతన జనులలో నుండి కొట్టివేయ బడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రాహాముతో చెప్పెను.** మెల్కీసెదెకు యాజకత్వము యొక్క క్రమములో పిలువబడిన ప్రతి వ్యక్తి ఈ సున్నతి పొందవలసి ఉంది. దేవుడు నీ కొరకు నా కొరకు దీనిని ఆత్మలో చేయడం జరిగింది. ఇది మనకు ఎలా జరుగుతుంది? ఇది చాలా సులభము. ఇది కష్టమైనది కాదు. దేవుని రాజ్యములో పురుషుడు అని స్త్రీ అని లేదు, అనగా దేవుని రాజ్యము అందరి కొరకు. పాత నిబంధనలో యాజకుడు మగ పిల్లవాడ్ని తీసుకుని యాజకత్వపు దుస్తులు ధరింప చేసేముందు ఆ పిల్లవాడ్ని నీళ్లతో కడిగేవారు. యేసు నీళ్లలో ఎందుకు బాప్తిస్మము తీసుకోవాలో అర్థం చేసుకున్నాడు. ఆయన మాదిరియై యున్నాడు. యేర్పరచబడిన సమయము వచ్చేవరకు ఆయన నీళ్లల్లోనికి వెళ్లలేదు. **కొలస్సయులకు 2: 8 లో ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.**

నేను రెండు సార్లు బాప్తిస్మము తీసుకున్నాను. నేను బాప్టిస్టుగా ఉన్నప్పుడు 12 సంవత్సరాల వయస్సులో బాప్తిస్మము తీసుకోవాలి అని చెప్పడాన్నిబట్టి తీసుకున్నాను. చాలా సంవత్సరాల తరువాత నేను యెరూషలేములో యోర్దాను నదియొద్ద ఉన్నాను. అక్కడ ప్రతి ఒక్కరూ బాప్తిస్మము తీసుకుంటూ ఉన్న సమయములో నేను కూడా వెళ్లి బాప్తిస్మము తీసుకున్నాను. దాని తరువాత చాలా సంవత్సరాలకు నేను దేవుని రాజ్యమును గురించి , మెల్కీసెదెకు క్రమమును గురించి అవగాహన చేసుకున్న తరువాత, నేను తీసుకున్న బాప్తిస్మము సరియైనది కాదని దేవుడు నాతో మాట్లాడియున్నాడు. క్రీస్తు మీద నీ యిల్లు కట్టబడలేదు, ఆచారాలు, మనుష్యుల సిద్ధాంతాలమీద నీ యిల్లు కట్టబడింది కాని నా ఆత్మచేత కట్టబడలేదు అని దేవుడు నాతో మాట్లాడియు

న్నాడు. నా బిడ్డలైన వారికి యేర్పరచబడిన సమయం ఒకటి ఉంది. బాప్తిస్మము పొందుటకు కూడా నిర్ణయించబడిన ఒక సమయము ఉంది. యేసుకు కూడా ఒక సమయము యేర్పరచబడింది. 30 సంవత్సరాలు వయస్సు వచ్చినప్పుడు అది ఆయనకు అర్థం అయ్యింది. అదే ఆయన బాప్తిస్మము పొందిన సమయం. అది దేవుడు నిర్ణయించిన దినము. ఎందుకు బాప్తిస్మము పొందవలసివచ్చిందో దేవుడు ఆయనను అభిషేకించిన తరువాత ఆయనకు అర్థమయ్యింది. మెల్కీసెదెకు యాజకత్వ క్రమము చొప్పున యాజకుడు బాప్తిస్మము ద్వారా కడగబడడం అనేది దేవుని ఉద్దేశ్యమైయుంది. దేవుడు నిర్ణయించిన సమయము వచ్చిన ప్పుడు క్రీస్తే మిమ్ములను శుద్ధి చేస్తాడు. **యోహాను 13: 4 లో దేవుని యొద్దకు వెళ్ల వలసి ఉన్నదని యేసు యెరిగి, భోజన పంక్తిలోనుండి లేచి తన పై వస్త్రమును అవతల పెట్టివేసి ఆయన వస్త్రహీనుడుగా మారెను.** ఎందుకు ఆయన ఆ విధంగా చేసియున్నాడు. ఆయన అలా చేయడానికి కారణం నీవు నేను ఆయన లేకుండా వస్త్రహీనులముగా ఉన్నాము. ఇంద్రియ సంబంధమైన స్వభావములో ఉండి మనము వస్త్రహీనులముగా ఉన్నాము. ఆయన తన పై వస్త్రమును తీసివేసి ఒక తువాలు తీసుకొని నడుముకు కట్టుకొని శిష్యులను కడుగుటకు మొదలు పెట్టెను. అప్పుడు పేతురు ప్రభువా నీ వెన్నడును నా పాదములు కడుగరాదని చెప్పెను. అందుకు యేసు నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదని చెప్పెను. క్రీస్తు మనలను కడుగ వలసి ఉంది. అది ఆయన మాత్రమే ఆయన ఆత్మ ద్వారా మాత్రమే చేయాలి కాని ఆచారాలు సిద్ధాంతాలుద్వారా చేయబడకూడదు. దేవుని ఆత్మద ర్శనము లేకుండా యే వ్యక్తి కూడా దేవుని యొద్దకు రాలేడు. నేను ఇక్కడ ఉన్నాను, నేను ఇది చేశాను అని నీవు చెప్పలేవు. అది చేసినది దేవుడే. నీళ్లలోనికి రావడం అనగా బాప్తిస్మము పొందడం. అది నీ రక్షణ కార్యములో ఒక భాగము. నీవు క్రీస్తు స్వారూప్యములోనికి మార్చబడుట కూడా నీ రక్షణ కార్యములో ఒక భాగమే, ఈ విషయాలు ఎంత ప్రాముఖ్యమైనవో నీవు అర్థం చేసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు.

ఇప్పుడు సున్నతి ఎలా జరుగుతుందో గమనించండి. **రోమా 15: 8 నేను చెప్పునదేమనగా, పితరులకు చేయబడిన వాగ్దానముల విషయములో దేవుడు సత్యవంతుడని స్థాపించుటకు అన్యజనులు ఆయన కనికరమును గూర్చి దేవుని మహిమపరచుటకును క్రీస్తు సున్నతి గలవారికి పరిచారకుడాయెను** ఈ రోజు ఏ విధంగా సున్నతి చేయబడుతుంది? హృదయము, మనసుయొక్క ఆలోచనలకు సున్నతి జరుగుతుంది. **కొలస్సయులకు వ్రాసిన పత్రిక 2:9-10 వచనాలు చూడండి, ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది, మరియు ఆయనయందు మీరును సంపూర్ణులైయున్నారు.** నీలో క్రీస్తును కలిగియున్నావు, కాని నీవు ఖచ్చితముగా ఆయనలోనికి రావలసివుంది. నీళ్ల బాప్తిస్మము రక్షణ ఓడ అయినటువంటి క్రీస్తులోనికి రావడానికి ద్వారము లాంటిది. నీవు నీళ్లలోనికి వచ్చినప్పుడు ఆయనలోనికి వెళ్లడానికి హక్కును కలిగి యుంటావు. నీవు ఆయనలోనికి వెళ్లినప్పుడు మాత్రమే ఆయన మహిమను కలిగియుంటావు. నీవు ఆయనలోనికి వెళ్లినప్పుడు మాత్రమే ఆయన నిన్ను పరిపూర్ణుడుగా చూస్తాడు. నీవు నీళ్ల బాప్తిస్మము పొందిన తరువాత అరణ్యము, అగ్ని లాంటి శ్రమలగుండా వెళతావు. బాప్తిస్మము పొందిన తరువాత ఎందుకు శ్రమలగుండా వెళ్లవలసి వస్తుందో మీలో కొంతమందికి

అర్థం కాదు. నీళ్లలోనుండి బయటకు వచ్చినప్పుడు మీకు ఆయనతో వివాహము చేయబడినట్లుగా ఆయన మిమ్ములను చూస్తున్నాడు. ఒకసారి దేవుడు మాట్లాడుతూ ఈ విధంగా చెప్పియున్నాడు, **నా ప్రజలు నాతో వివాహము చేయబడటానికి ఇష్టపడుట లేదు. నాతో వివాహానికి కాకుండా నాతో సంబంధాన్ని మాత్రమే వారు కోరుకుంటున్నారు.** ఈ దినాలలో కూడా ప్రజలు ఆయనతో సంబంధాన్ని మాత్రమే కోరుకుంటున్నారు కాని ఆయతో వివాహానికి ఇష్టపడుటలేదు. వారు నన్ను వివాహము చేసుకున్నట్లయితే వారు చేసే నిర్ణయాలన్ని నా పేరుమీద ఉండాలి అని దేవుడు చెప్పియున్నాడు.గుర్తుంచుకోండి, ఆయన పేరు అనగా ఆయన స్వభావము. సహజంగా, మీ చెలికాని పేరు మీరు తీసుకున్నప్పుడు అతని వస్తువులన్ని మీ వస్తువులుగానే ఉంటాయి. నీవు బాప్తిస్మము పొందడానికి నీళ్లలోనికి వచ్చినప్పుడు నీవు ఆయనను వివాహమాడుతున్నావు కాబట్టి ఆయనకున్నవన్నియు నీవె. అంతేకాదు ఆయన కష్టాలు కూడా నీవు పాలుపంచుకోవాలి. బాధ్యత కలిగి ఆయనను సేవించుటకు నిర్ణయము తీసుకుని, ఆయనకొరకు ప్రత్యేకించబడి ఆయన కొరకు జీవించుటకు బహిరంగ ప్రకటన చేస్తున్నావు. అయితే క్రీస్తు చేత నీవు కడగబడవలసి ఉంది. నిర్గమకాండము 19వ అధ్యాయంలో ప్రజలను, యాజకులను పరిశుద్ధపరచడం గరించి చదువుతాము. ఇదే విధంగా బాప్తిస్మము పొందిన ప్రతి వ్యక్తి దేవుని కొరకు యాజకుడుగా మారుతున్నాడు. యాజకుడు, రాజు గురించి తరువాత నేను వివరిస్తాను. గమనించండి, యాజక వస్త్రాలు ధరింపచేసే ముందు మోషే వారిని శుద్ధి చేయవలసిఉండేది. నీవు బాప్తిస్మము పొందినప్పుడు నీవు నీతి అనే వస్త్రముచేత కప్పబడతావు. కొలస్సయులకు వ్రాసిన పత్రిక 2:10 ఈ విధంగా ఉంది, **మరియు ఆయనయందు మీరును సంపూర్ణులై యున్నారు, ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు.** "వారు నా యొద్దకు వచ్చినప్పుడు వారిని నేను పరిపూర్ణంగా చూస్తాను" అని దేవుడు అంటున్నాడు. తరువాత దేవుడు నాకు ఈ విధంగా వివరించాడు, నీవు నీ కొరకు ఒక డ్రెస్ తయారు చేసుకోవాలంటే దానిని తయారు చేసే విధానము లేదా దానికి ఒక నమూనా ఉంది. " అలగే నా ప్రజలకు నేను నమూనా అయిఉన్నాను. కొన్ని బట్ట ముక్కలను బట్టలు కుట్టే మిషను ద్వారా వాటన్నిటిని కలిపి ఒక మంచి డ్రెస్ తయారు చేస్తారు. కాని నీవు అందంగా తయారు చేయబడిన డ్రెస్‌ను మాత్రమే చూస్తావు, అదే విధంగా నా ప్రజలను నేను సంపూర్ణముగా చూస్తాను. వారిలో నన్ను పోలి లేని ప్రతి భాగాన్ని అగ్నితో దహించి నా పరిపూర్ణతలోనికి వారిని తీసుకువస్తాను".

సున్నతిని గురించి లేఖన భాగాలలో స్పష్టముగా చూడగలము. కొలస్సయులకు 2: 11 లో ఈవిధంగా ఉంది, **మీరును, క్రీస్తు సున్నతి యందు శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయన యందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి.** అనగా మీరు బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తే ఈ కార్యాన్ని చేస్తున్నాడు. బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తు సున్నతి ద్వారా మీ శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విడిచి పెడుతున్నారు. మానవుని ద్వారా చేయబడవలసిన ఈ పనిని క్రీస్తే జరిగిస్తున్నాడు. ఇంకా క్రిందికి చదివినట్లయితే బాప్తిస్మమందు ఆయనతో కూడా పాతిపెట్టబడినవారై అని ఉంటుంది. దీనిని మీరు త్రోసివేస్తారా? లేదు, త్రోసివేయలేరు. బాప్తిస్మమందు ఆయనతో పాతిపెట్టబడినప్పుడు ఈ సున్నతి జరుగుతుంది. దేవుడు కోరుకొనిన విధానములో

కొంతమంది దేవుని బిడ్డలు బాప్తిస్మము పొందలేదు. కొంతమంది ఆయనతో పాతిపెట్టబడలేదు. నీవు నీ పాత స్వభావమును పాతి పెట్టినప్పుడు మాత్రమే దేవుని సన్నిధిని అనుభవించగలవు.

శరీరానికి లేదా హృదయానికి ఈ సున్నతి ఎందుకు అవసరమై ఉంది? ఎందుకనగా పూర్వము అబ్రాహాముతో దేవుడు నిబంధన చేశాడు కాబట్టి. ఈ మార్గములోనికి నీవు రానంతవరకు నీవు ఇద్దరు వ్యక్తులను వివాహము చేసుకొన్నవాడివి అవుతావు. రోమా పత్రిక 7 వ అధ్యాయమలో దేవుని బిడ్డలు ఇద్దరు వ్యక్తులను వివాహమాడుచున్నారు అని ఉంది. మొదటి వ్యక్తి బ్రతికి ఉండగానే, అనగా ఆదాము స్వభావము (నీ స్వంత చిత్తము) ను నీవు కలిగియుండి దేవునితో కూడ సంబంధము పెట్టుకోవడానికి నీవు ప్రయత్నిస్తున్నావు. అలా చేస్తూ ఎందుకు నా జీవితం ఇంత కష్టంగా ఉంది అని ఆశ్చర్యపోతున్నావు. ఎందుకు ఈ విధంగా ఉంది అంటే నీవు ఇద్దరు వ్యక్తులతో సంబంధము కలిగియున్నావు కాబట్టి. (ఆత్మ సంబంధముగా) నీవు సరియైన మార్గములోనికి వచ్చినట్లయితే పాత వ్యక్తిని పాతిపెట్టవలసిన అవసరత ఉంది. నీవు క్రీస్తులోనికి రావడానికి ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. రోమా పత్రిక 6: 3 **క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిరని మీరెరుగరా?** యోహాను సువార్త 3 వ అధ్యాయము 5 వ వచనము **యేసు ఇట్లనెను- ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.** దేవుని రాజ్యము అనగా యేమిటి? పరిశుద్ధాత్మలో సంతోషము, సమాధానము, నీతి, నీ మనసులో విశ్రాంతియై యున్నది. **ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిరని మీరెరుగరా?** మరణము -జీవము. మరణము జీవాన్ని తీసుకువచ్చింది. బాప్తిస్మము ద్వారా నీ స్వచిత్తము పాతిపెట్టబడి క్రీస్తునందు పునరుత్థాన జీవము కలిగింది. యేసుక్రీస్తు వలె మనము సిలువకు వెళ్లవలసిన అవసరం లేదు. నీళ్ల బాప్తిస్మము నీవు సిలువకు వెళ్లడానికి గుర్తుగా ఉంది. రోమా పత్రిక 6: 4 **కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతి పెట్టబడితిమి.** మరొక మాటలో చెప్పాలంటే ఈ విధానము క్రీస్తు నడచిన మాదిరిని మన జీవితంలో తీసుకు వస్తుంది. మత్తయి సువార్త 3: 7 లో యేసుక్రీస్తు బాప్తిస్మము పొందక మునుపు, బాప్తిస్మమిచ్చు యోహాను పరిసయ్యులను, సద్దూకయ్యులను చూచి మీరు ఆదాము స్వభావము కలిగిన శరీర సంబంధులు. మీరు మీ స్వచిత్తమును జరిగించేవారు. మీ ఫలాలు ఎక్కడ?అని గద్దించాడు. 10 వ వచనములో బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పున్నాడు గొడ్డలి చెట్లవేరున ఉంచబడియున్నది. నేను మీకు నీళ్లలో బాప్తిస్మమిచ్చుచున్నాను కాని ఆయన మీకు అగ్నితో బాప్తిస్మమిచ్చును. చాలా సంవత్సరాల క్రితం, నేను సరియైన బాప్తిస్మము తీసుకోవాలని దేవుడు నాతో చెప్పడంతో నేను దేవునితో చాలా వాదించడం జరిగింది. నేను మరల బాప్తిస్మము తీసుకోవాడానికి వెనుకంజ వేస్తున్న సమయంలో ఆయన నాతో నీవు మరల బాప్తిస్మము తీసుకొనక పోయినట్లయితే నీ జీవితంలో నేను ఉద్దేశించిన విషయాలను చేయడానికి నీవు నాకు సరిపడవు కాబట్టి నీవు మనుష్యులకు కాదు నాకు విధేయత చూపించు అని ప్రభువు నాతో మాట్లాడి యున్నాడు. ఆయన చెప్పినది

పూర్తిగా అర్థం కాలేదు అయినప్పటికి నేను ఆయునకు విధేయత చూపించాను. నీవు నీళ్లలోనికి వెళ్ళు నీ అవగాహనను నీ మనసును నేను తెరుస్తాను అని ప్రభువు చెప్పాడు. ఆ సమయంలో బాప్తిస్మము తీసుకుని బయటకు వస్తున్నప్పుడు దేవుని అగ్ని నా మీదికి రావడం నేను చూశాను, ఇది నేను ఎప్పుడూ మరచిపోలేనిది. ఇది దేవుడు చేసినది అని నేను తెలుసుకున్నాను అప్పటినుండి నా నడకలో మార్పు రావడం మొదలయ్యింది. ఇలాంటి బాప్తిస్మము మాత్రమే నీవు శోధించబడుటకు కారణమౌతుంది. యేసుక్రీస్తు బాప్తిస్మము తీసుకున్న వెంటనే ఆత్మతో నింపబడి శోధించబడుటకు అరణ్యమునకు కొనిపోబడెను. మీలో కొంతమంది ఈ విధంగా శోధించబడ్డారు ఎందుచేత? ఎందుకనగా క్రీస్తును పోలి లేని ప్రతి విషయాన్ని బాప్తిస్మము బయటకు తీసుకువస్తుంది. శోధన అనేది నిన్ను పరీక్షించి నీ హృదయంలో ఉన్నదేమిటో దానిని రుజువు చేసి చూపిస్తుంది. ఇది నిన్ను శిక్షించడానికి కాదు గాని దేవుని పోలి లేని ప్రతి విషయాన్ని దహించి వేయుడానికి నీవు దేవునికి అనుమతినిచ్చు నట్లుగా నీకు సహాయపడుతుంది. మత్తయి సువార్త **3 వ అధ్యాయంలో చెప్పబడిన ఈ అగ్ని బాప్తిస్మము ఆర్పజాలనిది.** ఈ అగ్ని బాప్తిస్మమును నీవు అనుభవించినప్పుడు, దేవుని పోలి లేని ప్రతి విషయము దహించబడటం కొనసాగుతూనే ఉంటుంది. చివరకు దేవుని ప్రభావము నీ మీదికి వచ్చేంతగా నీవు పరిపూర్ణతలోనికి మార్చబడతావు. దేవుని మహిమకు వారసుడవుగా పిలువబడతావు. బాప్తిస్మము పొందిన తరువాత శోధన గుండా వెళుతున్నప్పుడు కొంతమంది విషయంలోఉండవలసిన సమయము కంటె ఎక్కువ కాలము ఈ శోధన భరించవలసి ఉండవచ్చు. దానికి కారణం దేవుడు కలుగజేసుకోవలసిన విషయాలలో దేవునికి త్వరితముగా అనుమతిని ఇవ్వకపోవడమే. దేవుడు కొంతమంది ప్రజల సమూహాన్ని పునరుత్థాన జీవములోనికి తీసుకు వస్తున్నాడు. వారు చేసే పరిచర్య జీవమునకు సంబంధించినది. వారు మరణమునుండి అనగా వారి మనసుల్లో ఉన్న దుర్నీతి, దేవునికి సంబంధిచని ఆలోచనల నుండి పూర్తిగా బయటకు వస్తున్నారు. వారు పూర్తిగా దేవుని స్వరూపములోనికి మార్చబడుతున్నారు. ఈ దేవుని స్వరూపమే జనములను స్వస్థపరచి స్వతంత్రులుగా చేస్తుంది. రాజ్యములు గతించిపోవును కాని క్రీస్తు నామము ఎల్లప్పుడు నిలుచును అని మనం పాడతూ ఉంటాము. దుష్టులు అనగా దేవుని స్వభావానికి విరుద్ధమైన స్వభావము కలిగినవారు ఈ భూమి మీదనుండి తీసివేయ బడుదురు. ఆయున మార్గములోనికి రావలసిందిగా దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు. అది ఆయన నిబంధన. మనము ఆయన మార్గములోనికి రానప్పుడు మనము దేవుని నిబంధనను అతిక్రమిస్తాము. **రోమా పత్రిక 6 వ అధ్యాయము** ధ్యానించండి. నీవు బాప్తిస్మము పొందినప్పుడు నీలో ఉన్న పాత వ్యక్తి పాతిపెట్టబడి యున్నాడని నీవు తెలుసుకోవాలి. క్రీస్తులోనికి రావడానికి ద్వారము ఈ బాప్తిస్మము. నీవు ఒక బిల్డింగ్‌ను చూస్తున్నప్పుడు దాని బయట విషయాలను మాత్రమే చూడగలవు. లోనికి వెళ్లినప్పుడు దానిలో ఉన్న అనేకమైన అందమైన వస్తువులను నీవు చూడగలవు. **గలతీయులకు వ్రాసిన పత్రిక 3: 26-28 వచనాలు యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు, యేసుక్రీస్తునందు**

**మీరందరును ఏకముగా ఉన్నారు.** ఏకత్వము గురించి చెప్పబడింది. **29 వ వచనము మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షముందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు.** 1 పేతురు 3: 18 **మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రతికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను.** కాబట్టి మనలను దేవుని యొద్దకు తేవడానికి పాపముల విషయములో ఆయన శ్రమపడవలసి వచ్చింది. **19 వ వచనము చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను.** యేసుక్రీస్తు భూమి యొక్క అడుగు భాగములో ఉన్న నరకములోనికి దిగి వెళ్లినట్లుగా చెప్పబడింది, అనగా మరణించిన వారి మనసుల్లోనికి ఆయన దిగి వెళ్లాడు. వీరే చెరలో ఉన్న ఆత్మలు. **20 వ వచనము దేవుని దీర్ఘశాంతము ఇంక కని పెట్టుచుండినప్పుడు పూర్వము నోవవాు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, ఆ ఓడలో కొందరు అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి.** గమనించండి, ఇది చాలా ప్రాముఖ్యమైన విషయము. ఆదికాండములో అప్పటి పరిస్థితులు మనము చూచినట్లయితే దేవుని కుమారులు దేవునికి అవిధేయులై నరుల కుమార్తెలను వివాహము చేసుకున్నారు. వారు దేవునితో నడవడానికి తిరస్కరించి వారు యిష్టము వచ్చినట్లుగా జీవిస్తూ ఉన్నారు. దీర్ఘశాంతియైన దేవుడు ఒకరోజు సమస్త శరీరులను నాశనం చేయబోతున్నాను అని చెప్పాడు. అదేవిధంగా దేవుడు మరల చేయబోతున్నాడు. ఇంద్రియ సంబంధమైన ప్రతి వ్యక్తికి ఆయన తీర్పు తీర్చబోతున్నాడు. నీటి ద్వారా దుష్టులను నాశనం చేసినట్లుగా ఆదికాండము చెప్తుంది. ఆనాటి మానవుడు దేవునికి అవిధేయుడై, క్రీస్తుకు వ్యతిరేకమైన ప్రతి దుష్ట ఆలోచనలతో నింపబడి ఉన్నాడని బైబిలు చెప్తుంది. భూమి మీద నరులను చేసినందుకు దేవుడు సంతాపమునొంది తన హృదయములో నొచ్చుకొనెను. నరులందరిలో ఒకే ఒక వ్యక్తి దేవునితో నడచేవాడుగా ఉన్నాడు. ఇక్కడ మనం కొంత ఆలోచించాలి. దేవునితో నడచే ఒకే ఒక మార్గము ఆయనకు విధేయత చూపడమే. దేవుడు నీతిపరుడైన నోవహును పిలిచాడు. తన తరములో నిందారహితుడైన వ్యక్తి నోవహు. నోవహు ఓడను కట్టడం మొదలు పెట్టడంతో అందరూ అతనిని పిచ్చివాడు అని తలంచారు. ఇప్పుడు ఓడను దేవుడు కడుతున్నాడు. క్రీస్తే ఆ రక్షణ ఓడ. నీవు ఆ ఓడలోనికి రావలసి ఉంది. నీవు క్రీస్తులోనికి రావలసి ఉంది. నోవహు కాలములో కట్టబడిన ఓడ సహజమైనది. ఓడను క్రింది అంతస్థు రెండవ అంతస్థు మూడవ అంతస్థుగా చేయాలని చెప్పబడింది అనగా శరీరము, మనసు, ఆత్మకు ఇవి సాదృశ్యముగా ఉన్నాయి. ఓడ ఒక ప్రత్యేకమైన మ్రానుతో చేయాలని చెప్పబడింది. ఇక్కడ చెప్పబడిన కొలతలన్ని నీవు నేను దేవుని స్వభావములోనికి కట్టబడాలని చెప్పడానికి పోలికగా ఉన్నాయి. ఈ ఓడ ఒకే ఒక కిటికీని కలిగి ఉంది. ఈ కిటికి ఓడకు పైన అమర్చబడి ఉంది ఎందుకనగా పైకి అనగా పరలోకం వైపు మాత్రమే నీవు చూడాలి. ఓడకు ఇరుప్రక్కల కిటికీలు లేవు. ఇదే విషయం దేవుడు మనకు చెప్తూ ఉన్నాడు. మీ పరిస్థితులవైపు చూడక దేవుని వైపు చూస్తూ ఆయన యందు విశ్వాసముంచి ఆయనమీద ఆధారపడి ఆత్మలో నడవాలని దేవుడు మనకు బోధిస్తున్నాడు. మత్తయి సువార్తలో ఆ దినము వచ్చినప్పుడు ఆయన తలుపు మూసివేస్తాడు అని యేసు చెప్పడం జరిగింది. యే తలుపు మూయబడుతుంది? ఆయన యొద్దకు చేరుకునే ద్వారము మూయబడుతుంది. ఓడలోనికి ప్రవేశము. బుద్ధికలిగినవారు దానిలో

ప్రవేశిస్తారు. బుద్ధిలేని వారు ప్రవేశించలేరు. నోవహు దినములలో ఉన్నట్లుగానే ఇప్పుడు మనము ఉన్నాము. మనుష్యులు దేవునికి దూరమై దుష్టత్వములో జీవిస్తున్నారు. దేవుడు మరొకసారి శరీరులకు తీర్పు తీర్చబోతున్నాడు. అయితే ఎవరైతే రక్షణ ఓడయైనటువంటి క్రీస్తులోనికి ప్రవేశిస్తారో వారు క్రీస్తులో నిలిచియుంటారు. నోవహు కాలములో సర్వ శరీరులను జలప్రళయము ద్వారా నాశనం చేయబోతున్నాను అని దేవుడు చెప్పాడు. నీవు నీళ్ల బాప్తిస్మము పొందినప్పుడు నీ శరీరము పాతిపెట్టబడుతుంది. నీలో ఉన్న పాత వ్యక్తి పాతిపెట్టబడి నీవు నీళ్ల ద్వారా రక్షించబడుతున్నావు. మానవుడు 80 శాతం నీళ్లతో తయారు చేయబడ్డాడు. నీళ్ల ద్వారా ఈ ప్రజలు రక్షించబడ్డారు అని దేవుడు చెప్పాడు. మానవుని దుష్ట తలంపులు ఇంద్రియసంబంధమైన మార్గములు నాశనం చేయుబడతాయి. నీవు నీళ్ల యొద్దకు వచ్చినప్పుడు యేసుక్రీస్తుకు జరిగినట్లుగానే ఆకాశములు తెరవబడతాయి. నీవు ఎన్నడు ఎరుగని విధంగా దేవుని గూర్చిన అవగాహన పెరుగుతుంది. జలప్రళయములో ఓడ ఏ విధంగా పైకి ఎత్తబడిందో అదేవిధంగా దేవుని గూర్చిన అవగాహనలో నీవు పైకి ఎత్తబడతావు. ఓడ అరారాతు కొండపై నిలిచెను అనగా దాని అర్థము (విశ్రాంతి). 1 **పేతురు 3: 20 దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టు చుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి. 21 వ వచనము దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది.** కాబట్టి బాప్తిస్మము అనేది రక్షణ కార్యములో ఒక భాగము. క్రీస్తు అనే ఓడలోనికి ప్రవేశించే కార్యక్రమములో ఇదొక భాగము. బాప్తిస్మము ఎంత ప్రాముఖ్యమైనదో నీవు చూడగలవు. నయమాను కుష్ఠ రోగి. కుష్ఠరోగము పాపమునకు సాదృశ్యంగా ఉంది. నయమాను మహా పరాక్రమశాలియైన సైన్యాధిపతి. తనకు స్వస్థత కొరకు ప్రవక్త దగ్గరకు వెళ్లమని చెప్పబడ్డాడు. ప్రవక్త నయమానుతో యొర్దాను నదికి వెళ్లి యేడు సార్లు స్నానము చేయమని చెప్పాడు. అలా చెప్పినందుకు నయమాను కోపము తెచ్చుకుని నేను అలా ఎందుకు చెయ్యాలి? అతడు నాయొద్దకు వచ్చి తన చేతులు నా మీద ఉంచి నన్ను స్వస్థపరచగలడని నేను అనుకున్నాను అని అంటాడు. అంతట తన దాసుడు వచ్చి నిన్ను నీవు తగ్గించుకుని ఆ ప్రవక్త చెప్పినట్లు చేయమని చెప్పెను. యేడుసార్లు స్నానము చేయమని ఎందుకు చెప్పబడింది అంటే యేడు పరిపూర్ణతకు గుర్తు. నీవు నీళ్లలో మునిగినప్పుడు దేవుడు ఆయన ఆత్మకార్యమును జరిగిస్తాడు. నీవు బయటకు వచ్చిన తరువాత నీ జీవితంలో గొప్ప మార్పును చూడగలవు. నేను ఆయనకు విధేయత చూపినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేసు కుంటున్నాను. మీరు కూడా విధేయత చూపించండి. ఆయనకు విధేయత కలిగియుండాలని ఆయన ఆజ్ఞాపిస్తున్నాడు. **కొలస్సయులకు 2: 12 మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి. 13 వ వచనము మరియు అపరాధములవలనను, శరీరమందు సున్నతి పొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా,** తిరిగి జన్మించే కార్యములో ఇదొక భాగము. 14 వ వచనము లో

ఆయన యేమి తుడిచివేశాడో చూడండి. **దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగానునుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధము లనన్నిటిని క్షమించి, ఆయనతో కూడా మిమ్మును జీవింపచేసెను.** ప్రజలు వారి పాపములనుండి విడిపించబడి, స్వస్థపరచబడి ప్రభువుతో వివాహసంబంధమైన అనుభవాలను కలిగియుండడం మనము చూస్తున్నాము. **యెషయా 4: 1 చూడండి, ఆ దినమున ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుని పట్టుకొని** ఈ ఏడుగురు స్త్రీలు క్రీస్తు సంఘానికి సాదృశ్యంగా చెప్పబడుతుంది. ఆ ఒక్క పురుషుడు ఎవరనగా శరీర సంబంధియగు ఆదాము. ఆ ఒక్క పురుషుని పట్టుకొని మేము మా అన్నమే తిందుము, మా వస్త్రములే కట్టుకొందుము అందురు. క్రీస్తు ద్వారా బాప్తిస్మము పొందుటకు వారు ఇష్టపడరు. వారు వారి స్వంత వస్త్రాలను ధరించుకోవడానికి ఇష్టపడతారు మరియు దేవునితో వివాహమునకు లేదా దేవునితో ఒప్పందము చేసుకోవడానికి ఇష్టపడరు. దేవుని కొరకు ప్రత్యేకించబడుటకు వారు ఒప్పుకొనరు. ప్రజలు వారి శరీరానికి బానిసలుగా ఉండడం మనం చూస్తున్నాము. కాని వారు క్రీస్తును హృదయమందు విశ్వసించి బాప్తిస్మము పొందినప్పుడు వారు ఈ బానిసత్వము నుండి విడిపించబడతారు. నీళ్లలోనుండి బయటకు వచ్చిన తరువాత అనగా బాప్తిస్మము పొందిన తరువాత వారి ముఖకవళిక మార్చబడుతుంది.

నేను బాప్తిస్మము గురించి ఒక జైలులో 2 సంవత్సరాలు బోధించాను. అక్కడ బాప్తిస్మము ఇవ్వడానికి ఎలాంటి సదుపాయము లేదు, కాని స్నానపుతొట్టిని గురించి దేవుడు నాకు ఒక దర్శనము ఇచ్చాడు. నేను నమ్మలేకపోయాను. స్నానపుతొట్టి లో వారికి బాప్తిస్మము ఇమ్మని దేవుడు నాకు చెప్తున్నాడు. జైలులో బాప్తిస్మము పొందడానికి సిద్ధపడిన వారిలో కొంతమంది ఆరు అడుగుల పొడవు ఉన్నారు. నేను రోడ్ మీదికి దిగి వస్తూ ఉండగా అక్కడ ఒక షాపు దగ్గర ఆగమని ప్రభువు చెప్పాడు. నేను వెళ్లి చూచినప్పుడు ఒక స్నానపుతొట్టి ఉంది కాని అది చాలా చిన్నగా ఉంది. నాకు పెద్ద తొట్టి కావాలని అడిగాను కాని ఆమె లేవు అని చెప్పింది. అయితే ఆమె భర్త వచ్చి మీకు కావలసిన పెద్ద తొట్టి లోపల ఉంది అని చెప్పి తీసుకు వచ్చాడు. అది చాలా మురికిగా ఉంది. దానిని శుభ్రపరచి జైలులో బాప్తిస్మము ఇవ్వడానికి ఉపయోగించాను. దేవుడు నాకు 12 నంబరు చూపించాడు. ఆరోజు 12 మంది బాప్తిస్మము పొందుతారు అని దేవుడు చెప్పాడు. వడ్రంగి వాని గదిలో దేవుడు ఈ బాప్తిస్మము కార్యక్రమమును జరిగించాడు. నా ఆత్మద్వారా ఈ కార్యాన్ని జరిగించాను,తగిన సమయమందు నీవు దీని ఫలితాన్ని చూస్తావు అని ప్రభువు చెప్పాడు. ప్రతి వ్యక్తిని పూర్తిగా నీళ్లల్లో ఏ విధంగా ముంచాలో దేవుడు నాకు చూపించాడు. ఇది చాలా సులభము. తొట్టిలోఉన్న నీళ్లలో ప్రతి వ్యక్తి శరీరము పాతిపెట్టబడింది. అన్ని రకాల వారు అక్కడ ఉన్నారు. ఒక వ్యక్తి అయితే చాలా మందిని చంపి జైలుకు వచ్చి తన జీవిత కాలమంతయు జైలులో ఉండటానికి నిర్ణయింపబడ్డాడు. ఆ వ్యక్తిని ఎంతగా ప్రేమిస్తున్నానో ఆవ్యక్తితో చెప్పు అని దేవుడు నాతో చెప్పాడు. ఈ వ్యక్తి దేవుడు చేస్తున్న కార్యాలను గమనిస్తూ ఉన్నాడు. దేవుని అగ్ని చేత ప్రజలు ఏ విధంగా దర్శించబడుతున్నారో అతను చూశాడు. బాప్తిస్మము పొందిన తరువాత వారి ముఖకవళికలో వచ్చిన మార్పును అతను చూశాడు. దయచేసి నాకు కూడ బాప్తిస్మమివ్వండి అని అతను

చెప్పాడు. అతను నీళ్లల్లోనుండి నూతన వ్యక్తిగా బయటకు వచ్చాడు. నయమాను వలె అతని ముఖము మార్పు చెందింది. హెబ్రీ పత్రిక 6 వ అధ్యాయములో **క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులగుటకు సాగిపోదుము.** మనము సరియైన బాప్తిస్మము తీసుకున్నప్పుడు బాప్తిస్మమును గురించిన సిద్ధాంతాలను విడిచిపెట్టవలసిన అవసరతను దేవుడు నాకు చూపించాడు. మీరు సరియైన విధంగా బాప్తిస్మము తీసుకొనకపోయినట్లయితే తిరిగి ప్రభువు బోధించిన విధానములో మీరు బాప్తిస్మము తీసుకొనవలసిన అవసరత ఉంది. ఈ నీళ్ల బాప్తిస్మము చాలా ఉన్నతమైనది. దేవుడు చెప్పిన విధానములో బాప్తిస్మము పొందినట్లయితే ఫలితాలను చూస్తారు. ఇది దేవుని యొక్క ఉన్నత క్రమము, అదే మెల్కెసెదెకు యాజకత్వము. నీవు దేవుని బోధలు అనుసరించక పోయినట్లయితే సరియైన విధంగా కట్టబడలేవు చివరకు దేవుని విడిచిపెట్టే పరిస్థితికి దిగజారిపోతావు. నీవు కేక్ తయారు చేయాలనుకున్నప్పుడు దానిని తయారు చేసే విధానమును నీవు తప్పకుండా అనుసరించాలి. చాలా మంది దేవుని బిడ్డలు ఆయన పునరుత్థాన శక్తిని పొందుకోలేక పోవడానికి కారణం ఆయన చెప్పినట్లు చేయకపోవడమే. యెహెజ్కేలు 44 వ అధ్యాయములో **సున్నతి లేని వారిని నా పరిశుద్ధ స్థలములోనికి తీసుకుని వచ్చారు అంటున్నాడు దేవుడు.** రక్షణ కార్యములో ఇదొక భాగము కాబట్టి ప్రతి ఒక్కరి జీవితంలో ఈ సున్నతి జరగాలని దేవుడు ఆశిస్తున్నాడు. 26 సంవత్సరాలుగా నేను దేవుని సేవలో ఉన్నాను, అనేకమంది ప్రజలు బాప్తిస్మమునకు వ్యతిరేకముగా నామీదికి వచ్చారు కాని దేవుడు నాకు సహాయం చేస్తూ వస్తున్నాడు. మన జీవితంలో దేవునికి వ్యతిరేకమైన వాటిని ఆయన అగ్ని చేత దహించుటకు మనకు నూతన జీవతమునిచ్చి ఈ లోకాన్ని జయించుటకు ఈ బాప్తిస్మము చాలా ప్రాముఖ్యమైనది. కేథలిక్ చర్చి వారు చిలకరింపు బాప్తిస్మము ఇచ్చి ఇదే బాప్తిస్మము అని చెప్తారు. మీరు నీళ్లలోనికి రావాలని ఎందుకు ఆయన కోరుకుంటున్నాడో నేను మీకు చూపిస్తాను. యెహెజ్కేలు 36,24,25,26 లో మనకు నూతన హృదయము ఇవ్వడానికి ఇదే మార్గము. **పాత హృదయమునకు ఆయన సున్నతి చేస్తాడు.** ఆయన కొరకు ఒక హృదయాన్ని స్తాడు. క్రీస్తు మనసులోనికి నీ మనసును మారుస్తాడు. **యెహెజ్కేలు 36 : 24 నేను అన్యజనులలోనుండి మిమ్మును తోడుకొని, ఆ యా దేశములలోనుండి సమకూర్చి, మీ స్వదేశములోనికి మిమ్మును రప్పించెదను. మీ అపవిత్రత యావత్తు పోవునట్లు మీ మీద శుద్ధజలము చల్లుదును.** ఈ చల్లుదును అనే మాటను వారు తీసుకున్నారు కాని గ్రీకు మరియు హెబ్రీ భాషలో దీని అర్థము ముంచుట. కొంతమంది ముంచవలసిన అవసరం లేదు చల్లితే సరిపోతుంది అంటారు. దేవుని ఆత్మలో ఉన్నవారైతే యేసు వెళ్లిన మాదిరినే దేవుడు కోరుకుంటున్నాడు అని వారు గ్రహిస్తారు. యేసుక్రీస్తు నీళ్లలో ముంచబడ్డాడు. ఆయన నీళ్లలో ముంచబడి పైకి లేచిన తరువాత పరిశుద్ధాత్మను పొందుకుని సేవకు వెళ్లడం జరిగింది. మీలో ప్రతిఒక్కరిని ఆయన మహిమ కొరకు మిమ్ములను వాడుకోవడానికి మిమ్ములను పిలిచాడు. యేమి చేయడానికి దేవుడు నిన్ను పిలిచియున్నాడో దానిలో నీవు విజయము పొందాలంటే ఆయన చెప్పిన క్రమము నీవు తప్పకుండా పాటించాలి. **26 వ వచనము నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసిమాంసపు గుండెను మీకిచ్చెదను. 27 వ వచనము నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల**

**ననునరించువారినిగాను నావిధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను. దయచేసి రోమా పత్రిక 6, 7 అధ్యాయాలు చదవండి.** పాపము, మరణము అనే ధర్మశాస్త్రమునుండి విడిపించబడినప్పుడు మీలో ఉన్న పాత వ్యక్తి మరణిస్తాడు. ఆ తరువాత ఒకే ఒక వ్యక్తి అయినటువంటి క్రీస్తును మీరు వివాహమాడతారు. నీవు నీళ్ల బాప్తిస్మము పొందినప్పుడు నీలో ఉన్న పాత వ్యక్తి పాతిపెట్టబడి నీలో దేవునికి వ్యతిరేకముగా ఉన్న ప్రతి విషయము దహించివేయబడుతుంది. ప్రభువే దహించివేస్తాడు. ఆయన చాలా మర్యాదస్థుడు మరియు మనయెడల దీర్ఘశాంతియై యున్నాడు. నీళ్ల బాప్తిస్మమురోజున నీవు ప్రభువును వివాహము చేసుకుంటావు. నీ హృదయము ప్రభువుదైనప్పుడు ముసుగు తొలగిపోతుంది. ఇది వివాహ మహోత్సవము. నీవు నామకార్ధ క్రైస్తవుడవుగా ఉండనే ఉండవు.

------------..........------------